APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara, Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ పిహెచ్‌సి డాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు

## రూ. 50,387 జరిమాన

విద్యుత్ చౌర్యానికి పాల్పడిన ప్రథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిపై క్రిమినల్ కేసునమోదుచేయడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) డైరెక్టర్ ఆపరేషన్స్ వి.సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం విశాఖపట్నంలోని కార్పొరేట్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలచేశారు. విజయనగరం జిల్లా మక్కువ ప్రథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) డాక్టర్ కొర్ర శ్రీనివాస రావు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్టు సంస్థ అధికారులు జరిపిన తనిఖీల్లో బయటపడిందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ కేటాయించిన క్వార్టర్లో నివాసం ఉంటున్న డాక్టర్ శ్రీనివాస రావు సర్వీసు నెంబరు 1691 కేటగిరి 1 విద్యుత్ కనెక్షన్ కలిగిఉన్నారని తెలిపారు. విద్యుత్ మీటర్‌ను తప్పించి దొంగతనంగా విద్యుత్‌ను వినియోగించినందున డాక్టర్‌పై ఇండియన్ ఎలక్ట్రిసిటీ యాక్టు-2003 సెక్షన్ 135 కింద క్రిమినల్ కేసు నమోదుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. శ్రీనివాస రావు చట్టం ప్రకారం కాంపౌండ్‌ఫీజును చెల్లించారని తెలిపారు.

ఇదే కేసులో విద్యుత్ శాఖకు కలిగించిన నష్టానికి 50,387 రూపాయల అపరాధ రుసుం విధించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు విధించిన జరిమానాను వెంటనే చెల్లించాలని నోటిసు జారీచేసి విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

(K.V.R.Prasad)
Dy.General Manager-Corporate Communication,
APEPDCL/Corporate Office/Visakhapatnam.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media.
Visakhapatnam & Vizianagaram.

Copy Submitted to: The Director (Operation) for favor of Information
The Superintending Engineer, Operation Circle,Vizianagaram for with a request to issuing the press note to local Press and Media.

PNo: CCW/APEPDCL/Issued on Date:24-10-09